

Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | అనంతపురం | సంచిక : 267 | మంగళవారం 07 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# భూమిని జలాశయంగా మార్చుకోవాలి




- ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి
- అవసరమైతే శ్రీశైలం డ్యామ్ వరకు తరలిస్తాం
- యాడికి సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

**అనంతపురం, సూర్యవాస్తవం:** ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. నీటి బొట్టు విలువను ప్రతి ఒక్కరూ గ్రహించాలని, భూమినే ఒక జలాశయంగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి నది నీటిని కృష్ణా నదికి తీసుకొస్తామని, అవసరమైతే శ్రీశైలం డ్యామ్ వరకు తరలించేలా చూస్తామని తెలిపారు. అనంతపురం జిల్లా యాడికి మండలంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 547 టిఎంసిలు ఖరీఫ్‌కు, 343 టిఎంసిలు రబీకి సాగునీరు అవసరమని తెలిపారు. 28 టిఎంసిలు పరిశ్రమలకు, 157 టిఎంసిలు తాగునీటికి అవసరమని వివరించారు. ఏటా గోదావరి నుంచి మూడు వేల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలోకి పోతోందన్నారు. గతేడాది కృష్ణ నది నుంచి 1,500 టిఎంసిల నీరు సముద్రంలోకి వృథాగా వెళ్లిపోయిందని తెలిపారు. ప్రభుత్వ చర్యల ఫలితంగా భూగర్భ జలం 10.67 మీటర్ల నుంచి 8.72 మీటర్లు పైకి వచ్చిందన్నారు. వచ్చే ఏడాది మరింతపైకి

3 లో

## అమరావతికి ఆమోదం

రాష్ట్రపతి ముర్ము ఆమోద ముద్ర.. గెజిట్ నోటిఫికేషన్ జారీ




**న్యూఢిల్లీ, సూర్యవాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ సంపూర్ణమైంది. ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లుపై రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా పడింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు-2026 సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌కు చేరింది. సాయంత్రానికే దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. రాత్రి 10 గంటలకల్లా 'గెజిట్ నోటిఫికేషన్' కూడా వెలువడింది. దీంతో 'అమరావతి'కి కేంద్ర స్థాయిలో చట్టబద్ధమైన రక్షణ లభించినట్లయింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర అనంతరం కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శి రాజీవ్ మణి ఈ గెజిట్‌ను విడుదల చేశారు. 2014నాటి రాష్ట్ర పునర్విభజన చట్టంలో... 'పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుంది. ఆ తర్వాత ఏపీకి ఒక కొత్త రాజధాని ఉంటుంది' అని పేర్కొనగా... సవరణ చట్టంలో 'ఏపీకి అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది' అంటూ స్పష్టమైన వివరణ ఇచ్చారు. అలాగే... సీఆర్డీయే చట్టం-2014 కింద నోటిఫై చేసిన ప్రాంతమంతా 'అమరావతి' పరిధిలోకి వస్తుందని మరో సవరణ చేశారు. వెరసి... 2024 జూన్ 2వ తేదీ నుంచే


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# రాక్షసులను మళ్లీ రానివ్వం

## బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఆదిలాబాద్, సూర్యవాస్తవం:** "ఆనాడు నిజాం ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ బిడ్డలు రాంజీ గోండు, కుమ్రం భీం గడీలను బద్దలు కొట్టారు. అదే గడ్డపై నుంచి చెబుతున్నా.. మళ్లీ గడీల పాలన రానివ్వం. రాక్షసులను మరోసారి పాలించనివ్వబోం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినబూనారు. గత ప్రభుత్వ హయాంలో ఆలుమగలు (భార్యభర్తలు) మాట్లాడుకునే పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. అవి మాట్లాడుకోవడానికే భయపడే రోజులని, కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు పూర్తి స్వేచ్ఛతో బతుకుతున్నారని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో రూ.1,238 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఆరు గ్యారంటీల్లో కొన్నింటిని అమలు చేస్తున్నామని, దేనికైనా కొంత ఓపిక ఉండాలని, దశలవారీగా పథకాలను అమలు చేస్తామని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లు సాధించి మళ్లీ ప్రజా ప్రభుత్వం వస్తుందని భరోసా వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు ఉంటాయని, ప్రతిపక్షాలు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శాశ్వత శత్రువులు కాదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. "చట్టసభలు, బహిరంగ సభల్లో ప్రతిపక్ష నేతలకూ మాట్లాడే అవకాశం మా ప్రభుత్వం కల్పిస్తోంది. మా ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఈ సంస్కృతి ఉండేదా!?" అని ఆయన ప్రశ్నించారు.


### హామీలను నెరవేర్చేందుకే వచ్చాం

"ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిప్రి గ్రామం నుంచే పీపుల్స్ మార్చ్‌ను ప్రారంభించారు. ప్రజల గుండెను తడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆనాడు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే మళ్లీ పిప్రి గ్రామానికి వచ్చాం" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే పుష్కరాల్లోపు బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నది వెంట ఉన్న ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. ఎర్రబస్సు ఎరగని ఆదిలాబాద్ జిల్లాలో వచ్చే జూన్ 2వ తేదీలోపు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. "జిల్లాల సరిహద్దులను మార్చవద్దని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. 2029 మార్చి 31 వరకు మండలాలు, రెవెన్యూ డివిజన్లను మార్పు చేసే అవకాశం లేదు. ఆ తర్వాత కమిషన్ వేసి బోథ్‌తోపాటు ఇతర ప్రాంతాలను రెవెన్యూ డివిజన్‌గా మార్చే అవకాశం ఉంది" అని హామీ ఇచ్చారు. బతుకమ్మ పండుగకు గతంలో ఆడబిడ్డలకు పాలపిట్ట రంగు చీరలను పంపిణీ చేశామని, వచ్చే పండుగకు చిలుక పచ్చ రంగు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

### అంతరాలు లేని సమాజమే మా ప్రభుత్వ లక్ష్యం

అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో అంతర్జాతీయ వసతులు, సౌకర్యాలను కల్పిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. పిప్రి బహిరంగ సభ ఏర్పాటు ఆలోచన ముఖ్యమంత్రిదేనని, అది తన ఆలోచన కాదని తెలిపారు. ఈ రాష్ట్రంలో పుట్టడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పీపుల్స్ మార్చ్ సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకే పిప్రి గ్రామానికి మళ్లీ వచ్చామని చెప్పారు. పిప్రి నుంచి ఖమ్మం జిల్లా వరకు 1,400 కి.మీల మేర ప్రజలకు అనేక హామీలు ఇచ్చామని, వాటన్నింటినీ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానవత్వం ఉందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో 5 లక్షల జీవితా బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. తనతోపాటు సీఎం, క్యాబినెట్‌లో ఉన్న వారంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని, పేదల సమస్యలు, బాధలన్నీ తెలుసని అన్నారు.

# భూమినే జలాశయంగా మార్చుకోవాలి




(మొదటిపేజీ తరువాయి)
తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2027 గోదావరి పుష్కరాల్లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఇది పూర్తయితే గ్రావిటీపై నీటిని కృష్ణా నదికి తరలిస్తామన్నారు. ఈ జలాలను నాగార్జున సాగర్‌కు 200 టిఎంసిలు తరలించడంతోపాటు అక్కడి నుంచి నల్లమల సాగర్‌కు, అక్కడి నుంచి వెలుగొండ వరకు ఇవ్వాలన్న ఆలోచన ఉందని వివరించారు. అవసరమైతే శ్రీశైలం లేదా బనకచర్లకు నేరుగా వచ్చే విధంగా చేయాలనే ఆలోచన ఉందన్నారు. రాయలసీమకు సాగునీటిని అందివ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తద్వారా ఇక్కడ ఉద్యాన పంటలను మరింతగా ప్రోత్సహించి హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామన్నారు. వచ్చే ఆరేడు సంవత్సరాల్లో ప్రభుత్వం తరఫున రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. ప్రయివేటు సంస్థలు రూ.70 వేల కోట్లు ఖర్చు చేస్తాయన్నారు. ఉద్యాన ఉత్పత్తుల దిగుబడులు 200 మిలియన్ టన్నుల నుంచి 400 మిలియన్ టన్నులు సాధించాలన్నది లక్ష్యమని తెలిపారు. ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి, జంఝావతి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు.


### పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో మూడు ప్రధాన నగరాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయనున్నామని చంద్రబాబు తెలిపారు. ఉత్తరాంధ్రలో విశాఖ, మధ్యాంధ్రలో అమరావతి, రాయలసీమలో తిరుపతి కేంద్రంగా పారిశ్రామికాభివృద్ధి చేయనున్నామని వివరించారు. రాయలసీమలోని ఓర్వకల్లును డ్రోన్ జోన్‌గా, తిరుపతిని స్పేస్ కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతపురాన్ని ఎయిరోస్పేస్‌తో ఎలక్ట్రానిక్ ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

### అమరావతి పలుకలేక 'మావిగన్'

గత పాలకులు రాజధాని అడ్రస్ లేకుండా చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అటువంటివి అవకాశం లేకుండా అమరావతి నా రాజధాని అని ప్రతి ఒక్కరూ చెప్పుకునేలా చేశామన్నారు. అమరావతి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే 49 పార్టీలు మద్దతు ఇచ్చాయని, ఒక్క వైసిపి మాత్రమే మద్దతునివ్వలేదని తెలిపారు. అమరావతి పేరును కూడా పలుకలేక మావిగన్ అని కొత్త పలుకులు పలుకుతోందని విమర్శించారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే ఓర్వలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలుపుతామని మరోమారు పునరుద్ఘాటించారు. అంతకు మునుపు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వంద రోజుల నీటి భద్రతా యాక్షన్ ప్లాన్‌ను పరిశీలించారు. డ్వాక్రా సంఘాల స్టాళ్లను సందర్శించారు. భూగర్భ ఖనిజాల స్టాళ్లను ఆసక్తిగా గమనించారు. స్థానికంగా లభించే సున్నపురాయి, నాపరాయి గురించి అడిగి తెలుసుకున్నారు. బహిరంగ సభ అనంతరం తాడిపత్రి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, ఎంపి అంబిక లకీనారాయణ, ఉమ్మడి జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.








## అమరావతికి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)
నవ్యాంధ్ర రాజధానిగా అమరావతి అమలులోకి వచ్చినట్లయింది. రాజధాని అమరావతిపై చట్టబద్ధమైన స్పష్టత ఇప్పిస్తూ, రక్షణ కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీనిపై కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. ఈ ప్రక్రియ మరింత పకడ్బందీగా జరిగేలా... అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని కేంద్రం సూచించింది. దీంతో... మార్చి 28న రాష్ట్ర శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. 2024 జూన్ 2 నుంచే అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తించేలా చట్ట సవరణ చేయాలంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆ మేరకు 2014 చట్టంలోని సెక్షన్ 5లోని సంబంధిత సబ్ సెక్షన్లలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరింది. ఈ తీర్మానాన్ని అప్పటికప్పుడు ప్రత్యేక దూత ద్వారా ఢిల్లీకి పంపించారు. ఆ వెంటనే కేంద్రమూ కదిలింది. లోక్‌సభలో ఈనెల 1, రాజ్యసభలో 2వ తేదీన చట్ట సవరణ బిల్లుపై ఆమోద ముద్ర పడింది. దాదాపు 4.30 గంటలపాటు ఉభయసభలలో సవరణ బిల్లుపై చర్చ జరిగింది. ఇది సోమవారం రాష్ట్రపతి భవన్ చేరడం... రాత్రికే గెజిట్ నోటిఫికేషన్ జారీ కావడం విశేషం.

## మనకు బంగారం కన్నా నీరు విలువైంది

### రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**చెన్నేకొత్తపల్లి, సూర్యవాస్తవం:** కరవు జిల్లా అయిన మన ప్రాంతంలో నీరు బంగారం కన్నా విలువైందని.. దానిని ఒడిసి పట్టుకుందామని రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార – నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆమె నియోజకవర్గంలో ప్రారంభించారు. చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. చెరువు వద్ద రైతులు, సాగునీటి సంఘాలతో సమావేశమై.. ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది చర్చించారు. చెరువుకు నీరు తీసుకుని రావడం దగ్గర నుంచి ఎలా వినియోగించుకోవాలన్న దానిపై 100రోజుల ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో నీటి చెట్టు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు రామగిరి మండలం కుంటిమద్దిలో ప్రారంభించారని.. ఇప్పుడు అలాంటి కార్యక్రమాన్నే యాడికిలో ప్రారంభించారన్నారు. జిల్లా పట్ల, ఇక్కడి రైతుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. రైతుల కోసం రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండ, గాలి, వానను సైతం లెక్క చేయకుండా ఇలాంటి పర్యటనలు చేస్తున్నారన్నారు. ఇదేదో హడావుడిగా ప్రారంభించి వెళ్లిపోయేది కాదని.. ప్రతి రోజు మనం బాధ్యత తీసుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. హంద్రీనీవా ద్వారా శ్రీశైలం నుంచి ఇక్కడికి వరకు నీరు వస్తోందంటే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. ముఖ్యంగా వర్షం వచ్చినప్పుడు నీటిని నిలుపుకుని భూమిలో భద్రంగా దాచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న చెరువులను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి... నీరు వచ్చే మార్గాలను ఎలా విస్తృతం చేసుకోవాలి.. పూడిక తీత వంటి చర్యలు ఎలా చేయాలన్నది సాగు నీటి సంఘాలు చూడాలన్నారు. వారంతా రైతులతో చర్చించి వారి భాగస్వామ్యంతో ప్రణాళికలు చేయాలన్నారు. సరైన ప్రణాళికతో ప్రభుత్వానికి నివేదిక పంపితే కచ్చితంగా నిధులు వస్తాయన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 70లక్షలకు పైగా నిధులు వచ్చాయన్నారు. ముష్టికోవెల చెరువుకు 75లక్షలు, కనుముక్కల చెరువుకు 27లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ముందుకు నడిపించాలని సూచించారు.



# సంపాదకీయం



## యుద్ధం ఆగేదెలా...




అటు ఇరాన్, ఇటు అమెరికా రెండు దేశాలు ఎక్కడ తగ్గడం లేదు... ఎవరికి వారు పై చేయి అని చూపించుకొనేందుకు కష్టపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో యుద్ధం ఆగేదెలా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మేం విధించిన డెడ్ లైన్ లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు.


అయితే హోర్ముజ్‌ను తెరవడానికి.. దాని ద్వారా వచ్చే ఆదాయంలో కొంత వాటాను తమ దేశానికి ఇవ్వాలని ఇరాన్ కొత్త కండీషన్ పెట్టింది. తమను నాశనం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని.. ఎర్ర సముద్రంలోని మరో కీలక జలసంధిని కూడా టార్గెట్ చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతోన్న యుద్ధం నెక్స్ట్ లెవల్‌కు వెళ్లే సూచనలు కనిపిస్తు?న్నాయి. హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పంతానికి పోతున్నాయి. ఈ జలసంధిని తెరవడానికి గడువు దగ్గరపడుతోందని.. ఆ టైంలోగా తెరవకపోతే మీ అంతు చూస్తామని ఓవైపు ట్రంప్ హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఇరాన్ సైతం తగ్గేదేలే అన్నట్టుగా బదులిస్తుంది. అమెరికా బెదిరింపులను టెహ్రాన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో గల్ఫ్ యుద్ధం తారా స్థాయికి చేరుకుంటుందనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. హోర్మూజ్ జలసంధిని తెరవకపోతే మంగళవారం ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులో బూతులతో ఆయన రెచ్చిపోయారు. ట్రంప్ హెచ్చరికల పట్ల ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబఫ్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అలాంటి చర్యలు తీసుకుంటే.. అమెరికాతోపాటు పశ్చిమాసియా దేశాలు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఘలిబఫ్ హెచ్చరించారు. ట్రంప్ ఉద్రిక్తతలు పెంచుతున్నారని.. అస్థిరతలోకి నెట్టేస్తున్నారని.. ఆయన నిర్లక్ష్యంగా అడుగు లేస్తున్నారని.. ఇవన్నీ కలిసి అమెరికా పరిస్థితి నరకంలా మారుతోందని ఘలిబఫ్ ఎక్స్‌లో చేసిన పోస్టులో ఆరోపించారు.

ఇజ్రాయెల్ ప్రయోజనాలకు అనుగుణంగానే పశ్చిమాసియాలో అమెరికా చర్యలు ఉటున్నాయని.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాటలు విని గల్ఫ్ ప్రాంతాన్ని ట్రంప్ తగలబెడుతున్నారని ఘలిబఫ్ మండిపడ్డారు. యుద్ధ నేరాల ద్వారా ట్రంప్ సాధించేది ఏమీ లేదని.. ఇరాన్ ప్రజల హక్కులను గౌరవించి.. ప్రమాదకరమైన యుద్ధాన్ని ముగించడమే ఈ సమస్య ఏకైక పరిష్కారమని ఇరాన్ నేత తన పోస్టులో పేర్కొన్నారు. హోర్ముజ్‌ను తిరిగి తెరవడానికి టెహ్రాన్ ఓ కొత్త షరతును విధించింది. యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారంగా.. హోర్ముజ్ మార్గం ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఇరాన్‌కు కేటాయిస్తేనే.. ఈ జలసంధి గుండా రవాణాకు అనుమతి ఇస్తామని ఇరాన్ అధ్యక్షుడి అధికార ప్రతినిధి సయ్యద్ మహ్మద్ మెహదీ తబాతబెయ్ స్పష్టం చేశారు. అమెరికా మూర్ఖంగా మళ్లీ అవే తప్పులు చేసే ఆలోచనలో ఉన్నట్లయితే.. ప్రపంచదేశాలకు వెళ్లే చమురు, గ్యాస్ సరఫరాను.. వాణిజ్యాన్ని ఒకే ఒక సిగ్నల్‌తో స్తంభింపజేయవచ్చని వారు గ్రహిస్తారు అని ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీకి విదేశాంగ సలహాదారుగా పని చేసిన అలీ అక్బర్ వెలాయటి హెచ్చరించారు. తమ రెసిస్టెంట్ ఫ్రంట్ ఎర్ర సముద్రంలోని బాబ్ ఎల్ మాండేబ్ జలసంధిని టార్గెట్ చేయొచ్చని ఆయన వార్నింగ్ ఇచ్చారు.

ప్రపంచ వాణిజ్యంలో 12 శాతం బాబ్ ఎల్ మాండేబ్ జలసంధి ద్వారా జరుగుతోంది. గతంలో ఈ జలసంధిని యెమెన్‌లోని ఇరాన్ అనుకూల హౌతీ బలగాలు టార్గెట్ చేశాయి. ఇప్పటికే హోర్ముజ్ గుండా రవాణా దాదాపుగా నిలిచిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు, గ్యాస్ ధరలు పెరిగాయి. బాబ్ ఎల్ మాండేబ్ ద్వారా నౌకల రాకపోకలు కూడా నిలిచిపోతే దాని ప్రభావం ప్రపంచ దేశాలపై మరింత తీవ్రంగా ఉంటుంది. పశ్చిమాసియా యుద్ధంలో అమెరికాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా వైమానిక దళానికి చెందిన రెండు సీ-130 విమానాలను కూల్చేసినట్లు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. ఇస్ఫహాన్ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు సీ-130 విమానాలు, రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చేసినట్లు ఇరాన్ సైన్యం వెల్లడించింది. అమెరికాకు చెందిన ఈ-15ఇ ఫైటర్ జెట్ కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో అమెరికాకు చెందిన ఓ పైలెట్ గల్లంతు కాగా.. ఆ పైలట్ కోసం అమెరికా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించింది. ఈ రెస్క్యూ ఆపరేషన్ కోసం దక్షిణ ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లోని ఓ మూతపడిన విమానాశ్రయాన్ని అమెరికా ఉపయోగించుకుందని ఇరాన్ సైన్యం వెల్లడించింది.

పైలట్‌ను రక్షించే నెపంతో, దక్షిణ ఇస్ఫహాన్‌లోని ఒక మూతపడిన విమానాశ్రయంలో మోసపూరితమైన మిషన్‌ను అమెరికా ప్లాన్ చేసిందన్న ఇరాన్ సైన్యం.. ఈ ఆపరేషన్‌ను పూర్తిగా భగ్నం చేసినట్లు తెలిపింది. ఈ మేరకు ఇరాన్ సైన్యం కేంద్ర కమాండ్ ప్రతినిధి ఖతమ్ అల్ అన్బియా ఇబ్రహీం జొల్ఫఘారి అన్నారు. ఈ ఆపరేషన్‌లో రెండు సీ -130 సైనిక రవాణా విమానాలు, రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లు ధ్వంసమైనట్లు తెలిపారు. మరోవైపు గల్లంతైన పైలెట్‌ను గుర్తించేందుకు అమెరికా చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా అనేక ఎగిరే వస్తువులను.. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ధ్వంసం చేసినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. మరోవైపు గల్లంతైన పైలెట్‌ను తమ దళాలు కాపాడినట్లు ట్రంప్ వెల్లడించారు. మరోవైపు.. దక్షిణ లెబనాన్‌లోని కఫర్ హట్టా ప్రాంతంపై ఆదివారం ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఏడుగురు చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఉన్నట్లు లెబనాన్ సివిల్ డిఫెన్స్ విభాగం అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతం ఇజ్రాయెల్ సరిహద్దుకు చాలా దూరంలో ఉందని తెలిపారు.

# అమరావతి మార్పు సాధ్యమా...






**ఒంగోలు-సూర్య వాస్తవం :**

అమరావతి రాజధానికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. అందుకు సంబంధించిన బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందింది. త్వరలో రాష్ట్రపతి సంతకం చేసి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అయితే దీనిపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే ఆ బిల్లును మార్చేస్తాం అంటూ కామెంట్స్ చేశారు. ఇప్పుడు బిల్లు పెట్టిన మాదిరిగానే.. తాము చేస్తాం అంటూ చెప్పుకొచ్చారు. అప్పటినుంచి ఆయనకు అనుకూలురు సైతం అదే తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే అది సాధ్యమేనా అన్న ప్రశ్నకు కొంతమంది విశ్లేషకుల ముసుగులో సాధ్యమే అని చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. అది ప్రజలతో ముడిపడే విషయం కాగా.. మరోవైపు కోర్టు పరిధిలో కూడా ఉంది. ఈ విషయం తెలియక చాలామంది విశ్లేషణల రూపంలో ప్రజల్లో అయోమయాన్ని సృష్టిస్తున్నారు. అమరావతి మార్పు విషయంలో జగన్మోహన్ రెడ్డి చెబుతున్న మాటలను పరిగణలోకి తీసుకుంటే.. ముందుగా ఆయన అంతులేని విజయం సాధించాలి. ఆయనకు అనుకూలమైన ప్రభుత్వం కేంద్రంలో రావాలి. అప్పుడే ఆ బిల్లు మరోసారి మార్పునకు కొంతవరకు అవకాశం ఉంటుంది. అయితే అప్పుడు కూడా అది రాజకీయ అంశంగా మారనుంది. ఎందుకంటే అప్పటికి అమరావతికి ఒక రూపం వస్తుంది. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం జరుగుతుంది. వాటిని మారిస్తే మాత్రం ప్రజావ్యతిరేకత రావడం ఖాయం. ఎందుకంటే ఏ రాష్ట్రం కూడా రాజధానిని మార్పు చేస్తున్న దాఖలాలు లేవు. కానీ జగన్మోహన్ రెడ్డి పదేపదే రాజధానులను మారిస్తే ప్రజలు ఊరుకోరు. రాజకీయాలు విపరీతంగా ప్రభావితం అవుతాయి కూడా. జాతీయస్థాయిలో జగన్మోహన్ రెడ్డి నవ్వుల పాలవుతారు కూడా. ప్రస్తుతం జగన్ వైఖరి చూస్తుంటే మారుస్తాం అని చెప్పడం లేదు. కేవలం అమరావతి విషయంలో దూకుడుగా ప్రభుత్వం ముందుకెళ్తున్న వేళ.. కొంత రాజకీయ అయోమయం సృష్టించేందుకే ఈ ఎత్తుగడ అని స్పష్టం అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏపీలో తిరుగులేని విజయం సాధించింది. అప్పుడే అమరావతి స్థానంలో మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. కానీ అప్పటికే ఏపీ రాజధాని అమరావతి అని రికార్డుల్లో నమోదయింది. ఆయన మూడు రాజధానుల ప్రయత్నం చేస్తున్న సమయంలోను కేంద్ర ప్రభుత్వ రికార్డుల ప్రకారం అమరావతి రాజధాని అని తేలిపోయింది. మరి అంతటి బలంలో కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ఒప్పించలేకపోయారు. పాలన వికేంద్రీకరణ కోసమే తాను మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నానని చెప్పలేకపోయారు. ఎందుకంటే అప్పుడు 22 మంది పార్లమెంట్ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నారు. తనకు విలువనిచ్చే ఎన్ డి ఏ ప్రభుత్వం ఉంది. పైగా తన రాజకీయ ప్రత్యర్థి చంద్రబాబుకు కేంద్ర పెద్దలు వ్యతిరేకంగా ఉన్నారు. ఆ సమయంలోనే తాను పట్టుబడి తెరపైకి తెచ్చిన మూడు రాజధానులను అమలు చేయలేకపోయారు జగన్మోహన్ రెడ్డి. మరోవైపు న్యాయ చిక్కులను కూడా అధిగమించలేక పోయారు జగన్మోహన్ రెడ్డి. అమరావతిని కాదని మూడు రాజధానుల అంశాన్ని తీసుకున్నప్పుడు ప్రభుత్వంపై పోరాటం ప్రారంభించారు అమరావతి రైతులు. వారిని ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టారు. కేసులతో ఉక్కిరి బిక్కిరి చేశారు. రాజధాని అంటే ఆ 29 గ్రామాలకు సంబంధించిన అంశంగా భావించారు. కానీ అమరావతి రైతులు న్యాయ పోరాటం చేశారు. ఏకంగా హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు డివిజనల్ బెంచ్ అమరావతి రైతులకు అనుకూలంగా తీర్పు చెప్పింది. దీంతో ఇష్టపడని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తలుపు తట్టింది. సుప్రీం కోర్టులో ఆ కేసు పెండింగ్లో ఉంది. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చట్టపరంగా మూడు రాజధానుల విషయంలో తనకు ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తించింది. ఎందుకంటే అమరావతి రాజధాని విషయంలో రైతులతో ఒప్పందం ప్రధాన అడ్డంకి కానుంది. అందుకే సుప్రీంకోర్టులో కేసు నడుస్తుండగా.. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లును వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. కేవలం కోర్టులో ప్రతికూలత వస్తుందని భావించి అప్పట్లో ఆ నిర్ణయం తీసుకుంది. తాజాగా అమరావతికి చట్టబద్ధత అనే అంశం తెరపైకి వచ్చినప్పుడు.. విశ్లేషకుల ముసుగులో కొందరు వైసిపి అనుకూలురు కొత్త ప్రతిపాదన తెచ్చారు. పార్లమెంటులో చట్టబద్ధత కంటే రాష్ట్ర ప్రభుత్వ పరంగా సుప్రీంకోర్టులో ఉన్న కేసును వెనక్కి తీసుకోవచ్చు కదా అనేది వారి సూచన. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే పని చేసింది. అమరావతి ఏకైక రాజధాని అంటూ ఆఫిడవిట్ దాఖలు చేసింది. కానీ సుప్రీం కోర్టులో ఆ కేసు విచారణకు రాలేదు.

ఒకవేళ వచ్చినా హైకోర్టు అమరావతికి అనుకూల తీర్పు ఇచ్చిన దృష్ట్యా దానికే కట్టుబడి ఉండాలని ఆదేశాలు ఇస్తుందని న్యాయ నిపుణులు సైతం చెబుతున్నారు. ఒకసారి సుప్రీంకోర్టు ఆ తీర్పు ఇచ్చిందంటే మరోసారి.. అమరావతి రాజధాని మార్పు అంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉండదు. అయితే రాజకీయపరంగా చాలా రకాల వ్యాఖ్యలు చేయవచ్చు కానీ.. కొన్నింటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయలేం. ఇప్పుడు అమరావతి విషయంలో జగన్మోహన్ రెడ్డికి ఎదురైన పరిస్థితి అదే. అంతులేని మెజారిటీతో ఆయన గెలవాలి. ఆయనకు అనుకూలమైన కేంద్ర ప్రభుత్వం రావాలి. ఆపై సంకీర్ణ ప్రభుత్వంలో మిగతా రాజకీయ పార్టీలు సహకరించాలి. ఇంత జరిగిన తరువాత మాత్రమే రాజధానిని కదిలించగలరు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇంతకుముందే అంతులేని మెజారిటీతో గెలిచిన ఆయన అమరావతిని అంగుళం కదిపించలేకపోయారు. ఒకవేళ అధికారంలోకి వచ్చినా ఆయన అమరావతిని కొనసాగించాలి తప్ప వేరే ఆప్షన్ లేదన్న టాక్ కూడా ఉంది. సో ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలంతా కేవలం రాజకీయ గందరగోళం కోసమేనని విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు. అమరావతి శాశ్వతం అంటున్నారు.

# పట్టు బిగిస్తున్న రేవంత్



**హైదరాబాద్-సూర్య వాస్తవం :**


రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా కొన సాగుతున్నారు. ముఖ్యమంత్రిగా ఎన్నికైన తొలి రోజుల్లో కాస్త ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత పరిపాలన మీద పట్టు సాధించడం మొదలుపెట్టారు. మంత్రుల మీద కూడా తన మార్క్ పెత్తనం ప్రదర్శిస్తున్నారు. అధిష్టానం ఎదుట మంచి మార్కులు సాధించుకొని.. గట్టి లీడర్ గా ఎదిగారు. కర్ణాటక.. ఇంకా కొన్ని ప్రాంతాలలో అధికారంలో ఉన్నప్పటికీ.. ఆర్థిక పరిపుష్టి ఉన్న నాయకుడు కావడంతో అధిష్టానం రేవంత్ రెడ్డికి కేరళ బాధ్యతలు అప్పగించింది. దేశంలో ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో కేరళ కూడా ఉంది. కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రాన్ని చెందిన ఇతర ముఖ్య నేతలు కూడా ప్రస్తుతం కేరళలోనే మకాం వేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు.. ఫైర్ బ్రాండ్ లీడర్లు.. గట్టి స్వరం ఉన్న నాయకులు కేరళ రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రచారం చేస్తున్న వారిలో దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఉన్నారు. తన రాజకీయ జీవితంలో తొలిసారి కేరళ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి.. కేరళ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో నిర్వహిస్తున్న రోడ్డు షోలలో పాల్గొన్నారు. అక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ఆయన విస్తృతంగా ప్రచారం చేస్తున్కేరళ రాష్ట్రంలో అధికార భాషగా మలయాళం ఉంది. దక్షిణ భారతదేశంలో మలయాళం అనేది అత్యంత క్లిష్టమైన భాష. అందువల్లే రేవంత్ ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో.. ఒక అనువాదకుడిని నియమించుకుంటున్నారు.. "మలయాళ ప్రజలకు నమస్కారం.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయండి. కేరళ రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏంటో కాంగ్రెస్ పార్టీ చూపించింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అంటూ మలయాళంలో రేవంత్ రెడ్డి పలుకుతున్నారు. ఆ ప్రసంగాలకు సానుకూల స్పందన లభిస్తుంది. రేవంత్ రెడ్డి ఇంగ్లీష్లో.. హిందీలో కూడా మాట్లాడగలిగే నైపుణ్యం ఉన్నవారు కాబట్టి.. ఆ రెండు భాషలలో మాట్లాడుతూ మలయాళ ఓటర్ల మనసు చూరగొనే ప్రయత్నం చేస్తున్నారు. కేరళ ప్రజలకు హిందీతోపాటు ఇంగ్లీష్ కూడా వస్తుంది. అందువల్లే తెలంగాణ సీఎం మాటలకు కాస్త రీచ్ కనిపిస్తోంది. రేవంత్ రెడ్డి తో పాటు శ్రీధర్ బాబు కూడా మలయాళ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. కేరళ రాష్ట్రంలోని మట్టుతారా నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి రోడ్డు షో నిర్వహించారు. అక్కడ బహిరంగ సభ కూడా ఏర్పాటు చేశారు. కేరళ అభివృద్ధికి యుడిఎఫ్ కట్టుబడి ఉందని.. యు డి ఎఫ్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఇక ప్రచారంలో రేవంత్ రెడ్డి పదేపదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారు. కేరళ ముఖ్యమంత్రి విజయన్ పై కూడా విమర్శలు చేస్తున్నారు. మతపరమైన రాజకీయాలను కేరళ ప్రజలు ఒప్పుకోరని.. మతాలపరంగా విడిపోవడానికి సిద్ధంగా ఉండరని రేవంత్ రెడ్డి అంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి విజయన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెరచాటుగా ఒప్పందాలు చేసుకున్నారని..

కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు రేవంత్..కాగా, ఈ స్థాయిలో ప్రచారం చేస్తున్నప్పటికీ సర్వేలలో మాత్రం కేరళ రాష్ట్రంలో విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని తెలుస్తోంది. ఎల్డిఎఫ్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చినప్పటికీ గతంలో మాదిరిగా మెజారిటీ రాదని.. ఈసారి తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత ముఖ్యమంత్రి కి తిరుగులేదని.. నగర ప్రాంతాలలో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోందని సర్వేలు చెబుతున్నాయి.. సర్వేలలో వచ్చిన నివేదికలను ఒకసారి పరిశీలిస్తే కేవలం 30 శాతం మంది మాత్రమే విజయన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని.. ఇతర వ్యక్తులు ప్రత్యామ్నాయం ఉంటే బాగుంటుందని చెబుతున్నారని తెలుస్తోంది. అయితే మిగతా పార్టీలలో అగ్ర నాయకులు అంత గొప్పగా లేకపోవడం విజయన్ కు కలిసి వస్తోంది.

### కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా

# ముమ్మరంగా ప్రచారం

### పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి



**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం:** కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సోమవారం యానాశీ లో కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ప్రచారం లో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది. పాండిచ్చేరి రాష్ట్రం యానాశీ

నియోజకవర్గం లో ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పటి కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అఏప్ర ఎన్నికల ప్రచారంలో భాగశీగ కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ,యానం కాంగ్రెస్ అధ్యక్షుడు దినేష్, అభ్యర్థి సతీమణి స్నేహారెడ్డి ,అభ్యర్థి అమ్మ భారతి , ఆంధ్ర ప్రదేశ్ కెకెసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణ రెడ్డి , ఆంధ్ర ప్రదేశ్ మహిళా అధ్యక్షులు అమర్జా బేగ్ ల తో కలిసి యానాం పురవీధులలో కాంగ్రెస్ కి వోటు వెయాలంటు ప్రజలను ఒట్లు అబ్యర్తిస్తున్న పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,నాయకులు ఫిరోజ్ హుస్సేన్,వీరమల్లు,బాబి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### కుప్పంలో ఘనంగా మంత్రి

## నాదెండ్ల మనోహర్ జన్మ దినోత్సవ వేడుకలు





**కుప్పం - సూర్య వాహ్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ చైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు సోమవారం కుప్పం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మరియు కాణిపాకం ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే భక్తులకు మరియు ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పవన్, మహేష్, హరీష్, బాలాజీ, కిషోర్, పవన్ కుమార్, హంసగిరి, పాండు, మంజునాథ్, సురేష్, చంద్ర, దేవా, వెంకటేష్, విజయ్, నవనీత, హేమ, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సత్వరమే పరిష్కారించండి

### తహసీల్దార్ ని కలిసిన టిడిపి శ్రేణులు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని వివిధ ప్రజా సమస్యలపై సత్వరమే పరిష్కారించాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి తహసీల్దార్ ని కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ పయ్యావుల మోహన్ కృష్ణ ని టిటిడి శ్రేణులు సాదరాభిమానంగా కలిశారు. అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. డిటిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై వేంపల్లెకు మోహన్ కృష్ణ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే టిడిపి మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి తహసీల్దార్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంఛార్జీ మహమ్మద్, డక్కారమేష్, డక్కా రాజా, దేరంగుల బాబు, రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ప్రభుత్వాలకు సకాలంలో

# ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలి
- మూసి వేసిన బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాలను మళ్లీ తెరవాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** స్థానిక ప్రభుత్వాలైన మున్సిపల్ కార్పొరేషన్‌లకు, మున్సిపాలిటీలకు, నగర పంచాయతీలకు, గ్రామపంచాయతీ లకు, మండల పరిషత్లకు, జిల్లా పరిషత్తులకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం చట్టవిరుద్ధం,రాజ్యాంగం ఉల్లంఘన అవుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు,29 నగర పంచాయతీలు ఉన్నాయన్నారు.

వీటిలో 11 మున్సిపల్ కార్పొరేషన్ లకు,75 మున్సిపాలిటీలకు నగర పంచాయతీలకు గత మార్చి నెల 17వ తేదీతో పాలకమండల్ల కాల పరిమితి అయిపోయిందని, ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారము కాలపరిమితి అయ్యే లోపు వీటికి ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద,రాష్ట్ర ఎన్నికల కమిషన్ మీద ఉందన్నారు.ఆ విధంగా సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 13324 గ్రామపంచాయతీలో ఉన్నాయని,వీటి కాలపరిమితి ఈనెల ఏప్రిల్ 2వ తేదీతో అయిపోయిందని వాటికి కూడా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు.ఇది కూడా రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది.

73వ రాజ్యాంగ సవరణ ప్రకారము కాలపరిమిత అయ్యే లోపు వీటికి ఎన్నికలు నిర్వహించాలి.అదేవిధంగా రాష్ట్రంలో 13జిల్లా పరిషత్తులు, 688 మండల పరిషత్తులు ఉన్నాయి సెప్టెంబర్ 24 తో వీటి కాల పరిమితి అయిపోతుంది . 73వ రాజ్యాంగ సవరణ ప్రకారము ఆ లోపున వీటికి ఎన్నికలు నిర్వహించాలి. కానీ ఇప్పటివరకు ఆ ప్రయత్నాలు జరగడం లేదు. ఇది కూడా రాజ్యాంగం ఉల్లంగనే అవుతుంది. స్థానిక ప్రభుత్వాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి వీటికి వచ్చే గ్రాంట్లు నిలిచిపోతాయి. ఆ విధంగా స్థానిక ప్రభుత్వాలు,రాష్ట్ర ప్రభుత్వ ము ఆర్థికంగా నష్టపోతాయి.అందువల్ల ఇప్పటికే కాలపరిమితి ముగిసిన మున్సిపల్ కార్పొరేషన్ లకు,మున్సిపాలిటీలకు, నగర పంచాయతీలకు, గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలు నిర్వహించాలని,జిల్లా పరిషత్లకు, మండల పరిషత్లకు సెప్టెంబర్ 24న కాల పరిమితి ముగిసే లోపు ఎన్నికలు నిర్వహించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ను డిమాండ్ చేశారు.

**మొక్కజొన్న రైతుల అగచాట్లు.**

రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీ సీజన్లో 12,07,500 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట వేశారు 37. 61 మెట్రిట్ టన్నుల దిగుబడి వచ్చింది. ఒక్కొక్క ఎకరాకు 50 వేల నుంచి 70000 రూపాయల వరకు ఖర్చుయింది.కేంద్ర ప్రభుత్వం క్వింటాలకు 2,400 చొప్పున కనీసం మద్దతు ధర ప్రకటించింది.కనీసం మద్దతు ధర ప్రకటించింది తప్ప కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. వ్యాపారస్తులు రైతుల వద్ద నుండి క్వింటాలకు రు 1500 -1700 మధ్య కొంటున్నారు ఒక్కొక్క క్వింటాలు మీద రైతులు తొమ్మిది వందల రూపాయలు నష్టపోతున్నారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసి నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంది. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు తెరిచి కనీసం మద్దతు ధరైన క్వింటాలకు 2,400 రూపాయల చొప్పున మొక్కజొన్న కొనుగోలు చేయాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

**బుడ్డ శనిగ రైతుల బాధలు.**

ఈ రబీ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 4.57 లక్షల టన్నుల బుడ్డ శనిగ దిగుబడి వచ్చింది కానీ కొనుగోలు కేంద్రాల ద్వారా కేవలం 84 వేల టన్నులు మాత్రమే కొనడం జరిగింది . తర్వాత కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగింది . దీని వలన రైతులు లబోదిబో మంటున్నారు క్వింటాలకు 5 8 7 5 రూపాయలు చొప్పున కనీస మద్దతు ధర ప్రకటించింది కానీ వ్యాపారస్తులు క్వింటాలకురు 4 6 0 0-- 4 9 0 0 చొప్పున కొంటున్నారు. దీని వలన ఒక్కొక్క క్వింటాల్ మీద రైతులు వెయ్యి రూపాయల నష్టపోతున్నారు. కాబట్టి వెంటనే మూసి వేసిన బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాలను తెరవాలని, ఇప్పటికే కొన్న రైతులకు ఖాతాల్లో డబ్బు పడలేదని వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న, తో పిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు నామా వినయ్, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు

### గ్రామ స్వరాజ్య సాధనకు

# మళ్లీ జగన్ నాయకత్వం అవసరం

### మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్



**శింగనమల - సూర్య వాస్తవం:** గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయాలంటే దృఢమైన నాయకత్వం అవసరమని, ఆ దిశగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వమే సరైనదని సింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. శింగణమల నియోజకవర్గంలో పదవి విరమణ చేసిన వైఎస్సార్సీపీ సర్పంచ్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ సర్పంచ్‌లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించారని, ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.గతంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గాంధీ గ్రామ స్వరాజ్య లక్ష్యంతో పాలన కొనసాగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇబ్బందులు పెరిగాయని విమర్శిం చారు.గ్రామ స్వరాజ్యాన్ని తిరిగి సాధించాలంటే జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్‌ల సేవలను అభినందించారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వారు చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

### ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్: శాంతి లాల్

**పులివెందుల - సూర్య వాస్తవం:** కడపజిల్లా యస్.పి ఆదేశాలతో పులివెందుల డి.యస్.పి ఉత్తర్వుల మేరకు,సోమ వారం సి.ఐ శాంతిలాల్ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడమై నది. ఈ సందర్భముగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ. ప్రతి ఆటో డ్రైవరు తమ ఆటోలోని ముందు భాగములో ప్రజలను గాని లేదా విద్యార్థులను కూర్చో బెట్టరాదని వారికి హెచ్చరిం చారు. అదేవిధముగా ప్రతి ఆటో డ్రైవరు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించవలెనని మరియు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరా దని హెచ్చరించారు. ప్రతి ఆటోడ్రైవరు తప్పకుండా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదుపరి రికార్డ్స్ కలిగి ఉండవలెనని తెలిపారు. ఇందులకు తప్పిన ఎడల కఠినమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసుల సిబ్బంది ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టండి

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** వేసవిలో గ్రామాలలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా గట్టి చర్యలు చేపట్టాలని టిడిపి సీనియర్ నాయకుడు డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి తాసిల్దార్ ను కోరారు. సోమవారం గ్రీవెన్స్ లో భాగంగా ఆయన తాసిల్దార్ తో మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తున్నామని దీనికి అధికారులు కూడా తోడ్పడాలన్నారు. గ్రామాలలో భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అలాగే రైతులను కార్యాలయాలు




చుట్టూ తిప్పకుండా వారి సమస్యలు పరిష్కరించాల న్నారు. దేవలంపల్లి ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న నరహరి బోట్లవారిపల్లి దేవలంపల్లి అగ్రహారంలో ఉండే ప్రజల దారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ సాదుల్లా రవి ఆచారి మాజీ ఎంపీటీసీ రాజేందర్రెడ్డి గురుమూర్తి బడుగు వాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెం దుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా బీజేపీ 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి పార్టీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి





**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం బస్టాండ్ నందు నేడు 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు( 1980 ఏప్రిల్ ఆరో తేదీ) సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మార్క్ పెట్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి జండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకోవడం జరిగింది. సందర్భంగా స్వీట్లు మిఠాయిలు పంచడమైనది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980లో స్థాపించబడిన ఈ పార్టీ, దేశ సేవే పరమోద్దేశంగా తీసుకుని, ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోంది. "సబ్కా సాథ్, సబ్కా వికాస్" అనే నినాదంతో సమగ్ర అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, దేశాన్ని ముందుకు తీసుకెళ్తోంది. అటల్ బిహారీ వాజపేయి మార్గదర్శకత్వం నుండి నరేంద్ర మోదీ నాయకత్వం వరకు, పార్టీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది. దేశ ఐక్యత, అభివృద్ధి, సుసంపన్నత కోసం కట్టుబడి ఉన్న ఈ పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ఓబిసి మోర్చా రామాంజనేయులు, మహిళా మోర్చా గురు రవళి, కిసాన్ ఇంచార్జ్ సునీల్ దత్తాత్రేయ, యు మోర్చా రాంప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ద్వారకనాథరెడ్డి మొదలగు బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు జానకిరామ్ రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నందు మన ఊరు మన జెండా కార్యక్రమం ప్రతి ఇంటి పై జెండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకోవడం జరిగినది.

## ఘనంగా బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం

### - బిజెపి జెండా దేశ ప్రజలకు అండ



**ప్యాపిలి -సూర్య వాస్తవం:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం పండుగల నిర్వహించుకోడం జరిగింది, బిజెపి జెండా దేశ ప్రజలకు అండ అని నంద్యాల జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కేసీ మద్దిలేటి, ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కేబి.దామోదర్ నాయుడు, యువ మోర్చా ప్యాపిలి మండలం అధ్యక్షులు శివ కేశవులు అన్నారు . భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ముందుగా పట్టణంలో మొట్ట మొదటిసారి యువ మోర్చా అధ్యక్షులు శివ కేశవ ఆధ్వర్యంలో జండా కట్టను ఏర్పాటు చేసి,పతాకావిష్కరణ గావించారు.ఈ సందర్భంగా యువమోర్చా అధ్యక్షులు శివకేశవ మాట్లాడుతూ దేశాభివృద్ధికి కట్టుబడిన పార్టీ బిజెపి పార్టీ అని విప్లవాత్మక నిర్ణయాలతో పిఎం నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంచారని, అమరావతి నిర్మాణంతో సహా ఏపీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ప్యాపిలి, జలదుర్గం చంద్రపల్లి, గార్లదిన్నె గ్రామాలలో బిజెపి జండాను ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా "మన ఊరు - మన జెండా" కార్యక్రమం



**డోన్ - సూర్య వాస్త వం:** స్థానిక పట్టణ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "మన ఊరు మన జెండా" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు పి.వి.ఎన్ మాధవ్, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సునీల్ రెడ్డి, ఆదేశాల మేరకు నిర్వహించబడింది.భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని, నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ అభిరుచి మధు సూచనల మేరకు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీ సిలివేరి వెంకటేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.డోన్ పట్టణంలోని కేఈ మాదన్న నగర్ (విశాల్మార్ట్ ఎదురుగా), కెవిఎస్ పార్కు సమీపంలో, కొండపేట ఎస్సీ బాయ్స్ హాస్టల్ వద్ద, పాత బస్టాండ్ వద్ద బిజెపి కార్యాలయం దగ్గర, ఇంద్రనగర్ అక్షర స్కూల్ సమీపంలో వంటి పలు ప్రాంతాల్లో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ, బిజెపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సోప్పాకుల విజయభాస్కర్, బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షులు ఎస్. అరుణ్ కుమార్, డోన్ పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్, బిజెపి యువమోర్చా మీడియా ప్రతినిధి కొట్టే మల్లికార్జున, ఐటీ సెల్ కన్వీనర్ వీరేష్ బాబు, ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ చంద్రశేఖర్, దేవాదుల సుబ్రహ్మణ్యం, జై భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "మన ఊరు -- మన జెండా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి దేశభక్తి భావాన్ని చేర్చడం, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తరించడం ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.అలాగే, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చివరి అంచులో ఉన్న గ్రామాల వరకు, ప్రతి పేద కుటుంబానికి చేరడం భారతీయ జనతా పార్టీ ప్రధాన లక్ష్యం అని, 'అంత్యోదయ' సిద్ధాంతంతో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేర్చడమే మా ధ్యేయమని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు.




### నూతన కోర్సులతో ఇంటర్మీడియట్ విద్యా సంవత్సర అడ్మిషన్లు
### జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లీలాధర్ రెడ్డి

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్మీడియట్ నూతన కోర్సులతో నూతన విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనవని కళాశాల ప్రిన్సిపల్ లీలాధ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు యధా విధంగా నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ ఇ సి, నర్సింగ్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం నందు అడ్మిషన్లతోపాటు నూతనంగా మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ మరియు కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ తదితర విభాగాల యందు రానున్న విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు జరుగుచున్నవని ఆసక్తి గల పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకొనవలెనని తెలియజేశారు.

## ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**బ్రహ్మంగారిమఠం -సూర్య వాస్తవం:** బ్రహ్మంగారిమఠం బ్రహ్మం సాగర్ రహదారిలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సోమవారం భారతీయ జనతా పార్టీ పతాక ఆవిష్కరణ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్రబాబు రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధిపెద్ద రాజకీయ పార్టీకి




అవతరించిందన్నారు. బిజెపి కార్యకర్తల పార్టీ అని వారి త్యాగాల వల్ల ఈరోజు ఈ స్థాయికి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలు అంకిరెడ్డి సుధాకర్, రమణ ,బ్రహ్మయ్య, పూజారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

### - ప్రాంతీయ సమస్యలు, ప్రభుత్వ సేవలపై చర్చ

**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె మండలం తహసీల్దార్ మోహన్ కృష్ణను సోమవారం జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం స్వీట్లు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ప్రాంతీయ సమస్యలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ



సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మోహన్ కృష్ణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు.

## హావళిగి గ్రామంలో తప్పిన పెను ప్రమాదం

**ఉరవకొండ - సూర్య వాస్తవం:** విడపనకల్లు మండలం హావళిగి ఎల్లమ్మ కాలనీలో భారీ ప్రమాదం తప్పింది. గుర్తు తెలియని వ్యక్తులు స్థానిక కాలువ గట్టుకు నిప్పు పెట్టడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. గాలి తోడవడంతో మంటలు వేగంగా వ్యాపించి గ్రామస్తులను భయాందోళనకు గురిచేశాయి. మంటల పెద్దగా రావడం గమనించిన గ్రామ ప్రజలు వెంటనే అప్రమత్తమై ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించకపోయి ఉంటే, మంటలు సమీపంలోని రైతుల గడ్డివాములకు వ్యాపించేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే గనుక జరిగి ఉంటే లక్షలాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లడమే కాకుండా, గ్రామంలో పెద్ద ప్రమాదం సంభవించేదని వారు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తిని హావళిగి ప్రజలు అభినందించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున, కాలువ గట్లు లేదా పొలాల గట్ల వద్ద నిప్పుపెట్టేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.





### ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే
## కఠిన చర్యలు తప్పవు
### ఎస్సై తాహిర్ హుస్సేన్

**వేంపల్లె సూర్య వాస్తవం:** వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్.ఐ. తాహీర్ హుస్సేన్ హెచ్చరించారు. సోమవారం స్థానిక పట్టణంలోనీ గండి బైపాస్ రోడ్ లో ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు, అవగాహన కల్పించారు. అనంతరం ఎస్.ఐ. తాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం నేరం అందుకుగాను వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి లేదంటే వాహనదారులకు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. లైసెన్స్ లేనిచో వాహనము సీజ్ చేస్తామని అలాగే నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. తాహిర్ హుస్సేన్ హెచ్చరించారు.

# పామిడి లో ఘనంగా
# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పామిడి -సూర్య వాస్తవం:** ఇద్దరితో మొదలైన ప్రయాణం నేడు కోట్ల మందికి చేరువైన విజయ ప్రస్థానం ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీగా దేశానికి ధర్మానికి ప్రాణం పోస్తున్న ఏకైక పార్టీ ప్రాంతీయ పార్టీలకు అతీతంగా కుటుంబ పాలన లేని పార్టీ ప్రజలలో పుట్టి ప్రజలతో మమేకమైన పార్టీ భారతీయ జనతా పార్టీ భారతమాత కి జై జైశ్రీరామ్ అనే నినాదంతో ఢిల్లీ నుంచి గల్లి వరకు అందరి నోట కమలం గుర్తుకే మా ఓటు ముక్తకంఠంతో పడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ 700 పైన సంక్షేమ పథకాలను పెట్టి దేశ ప్రజల అందరి చేత మన్ననలు పొందుతున్న మన భారతీయ జనతా పార్టీ భారతీయుల కోసమే పుట్టిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ ఇలాంటి ఆవిర్భావ దినోత్సవాలు ఎంతోమంది త్యాగాల వలన సోమవారం 47వ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా దేశవ్యాప్తంగా జరుగుతున్నది జాతీయ వాదమే మా పార్టీకి పునాది కుహనా లౌకికవాదానికి సమాధిఓటమికి కుంగని ధీరత్వం గెలుపుకి పొంగని నాయకత్వం భారతీయ జనతా పార్టీ" (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.అనే సిద్ధాంతం తో ఆవిర్భవించిఆచరణ చేసి చూపించిన,చూపిస్తున్న " భారతీయ జనతా పార్టీ" కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.. -భారత్ మాతా కి జై.. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పామిడిలో పామిడి మండల అధ్యక్షులు చౌహన్ అంజినాయక్ ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పామిడి మండల ప్రధాన కార్యదర్శి కే కుమారస్వామి. మండల కార్యదర్శి రామాంజనేయులు. ఉపాధ్యక్షులు యాతం వెంకట్రాంరెడ్డి. ట్రెజరర్ సుధీర్. సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం. భోగేశ్వర స్వామి గుడి డైరెక్టర్ పవన్ కుమార్. కుమారి రాథోడ్. రామచంద్ర. ఆనంద్. బెస్త నరేంద్ర. కుల్లాయి స్వామి తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు భారత్ మాతాకీ జై అనే నినాదంతో జండాకి వందనం చేయడం జరిగింది.

# మదరస ,మసీదు ను కాపాడండి

**ఎంపీకి మ్యాప్ ను అందజేసిన ముస్లిం నాయకులు**



**పులివెందుల - సూర్య వాస్తవం:** అనాధ పిల్లల ఆశ్రయాన్ని కల్పిస్తూ ధార్మిక విద్యను అందించే మదర్స ను గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి అభివృద్ధికి పనులకు నిమిత్తం పూర్తిస్థాయిలో ప్రభుత్వం స్వాధీన పరచుకునే చర్యలకు స్వాగతించమని ముస్లిం మైనార్టీ నాయకులు ఆదర్శ ధర్మకర్త అబ్దుల్లా మౌలానా, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీనూరుల్లా, ఫాతిమా మసీదు ధర్మకర్త హమీద్, ఎలక్ట్రికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబహాన్, రఫిక్, హఫీ సాబ్ , హిదాయాత్, బాబు పీరా, అమీర్ సాబ్, ఇమాములు, లేత్ మిషన్ భాష ,తదితరులు సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో కలసి రూట్ మ్యాప్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల్పుల గ్రామ సమీపంలో ఉన్న దారుల్ ఉలూమ్ విజయవాడ బెంగుళూరు గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి అనుబంధ రింగ్ రోడ్డును సంబంధించిన రైతులు ఆశ్రయించడం జరిగిందని ఆయనకు తెలిపారు. కోర్టులో కూడా వాదోభాదనలో జరుగుతున్నాయని ఆయనకు వివరించారు. మదర్స ట్రస్టును రహదారిలోకి అంతా పోకుండా చూడాలని ఆయనను కోరారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి మాకు న్యాయం చేయాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ మీ సమస్యను పరిష్కరించే విధంగా ఎక్కువ నష్టం జరగకుండా వీలైనంత కాడికి మదర్సా మసీదును కాపాడతానని హామీ ఇచ్చారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనలో కీలక పాత్ర సర్పంచులదే







**నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ సర్పంచులందరికి ఘన సన్మానం**

**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ప్రజాసేవలో మరియు గ్రామ అభివృద్ధిలో సర్పంచులు పాత్ర చిరస్మరణీయమన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పదవీ విరమణ పొందిన సర్పంచులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు మరియు అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు మాజీ సర్పంచులను ఆయన శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజాసంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందించడంతో పాటు ప్రజల కష్టనష్టాలలోనూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి తో పాటు జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, రమణ, వైసీపీ సీనియర్ నాయకులు కరణం భీమరెడ్డి, ఏసీ ఎర్రిస్వామి, బసవరాజు, వెంకటేష్ , ఎంపీపీలు కరణం పుష్పావతి భీమరెడ్డి, రమావత్ దేవిక బాయి, నరసింహులు, నారాయణరెడ్డి, కన్వీనర్లు కురుబ రమేష్, మచ్చన్న, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్లు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయం గిట్టుబాటు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**వేముల - సూర్య వాస్తవం:** మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో ఎన్నడూలేని విధంగా ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేసిన వారు ఇప్పుడు దాన్ని అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు రోజురోజుకూ ధర దిగజార్చి కొనుగోలు చేస్తున్నారు. కొన్నిచోట్ల అసలు కొనేందుకు కూడా ముందుకు రావడం లేదు. ప్రస్తుతం క్వింటా రూ.1,700కు మించి కొనడం లేదు. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. ఈనేపథ్యంలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వమును ,వ్యవసాయశాఖ గిట్టుబాటు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఇంకా ఆలస్యమైతే మొక్కజొన్న రైతులు నిండా మునిగిపోయే ప్రమాదముంది.



## తాహాశీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రామనపల్లె నాయకులు

**-తహాశీల్దార్ దృష్టికి పంచాయతిలోని సమస్యలు**

**సూర్య వాస్తవం - చెన్నూరు :** మండలంలోని రామనపల్లెకు చెందిన ఉప సర్పంచ్ పుత్తా వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామన శ్రీలక్ష్మి, చిట్టి బాబు, డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు,లు సోమవారం ఉదయం తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీల్ధార్ విజయ కుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రామనపల్లె గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా నియమితులైన తాహాశీల్దార్ ను శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రామనపల్లె గ్రామ పంచాయతీలోని పలు సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగింది. రామనపల్లెలో త్రాగునీటి సమస్య లేదని ఇప్పటికే అక్కడ తమ సొంత బోర్లలో నుండి కూడా రామనపల్లె ప్రజల దాహార్తించేందుకు త్రాగునీటిని అందించడం జరిగిందని వారు తాహశీల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామపంచాయతీ అభివృద్ధికి డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావు ఎంతో కృషి చేశారని పంచాయతీలోని ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చి ఎప్పటికప్పుడు ఆ సమస్యలను పరిష్కరించాలని వారు తాహశీల్దార్ కు తెలియజేశారు. అదేవిధంగా మరి కొన్ని సమస్యలను వారు తహశీల్దార్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**

# భయాందోళనలో రైతన్నలు !

## బాధ్యత లేని సంబంధిత అధికారులు:

**లింగాల - సూర్య వాస్తవం:** లింగాల మండల కుడి కాలువ పరిధిలోని ఉన్నతాధికారులు, అధికారులు బాధ్యత లేకుండా ప్రవర్తించడంతో కుడి కాలువ మీద ఉన్న ఎత్తిపోతల పథకాల పరిధిలోని రైతన్నల పంట పొలాల్లోని బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా బజారున పడబోతున్నాయని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత నెల రోజులకు పైగా లింగాల కుడికాలువకు సిబిఆర్ డ్యాం నుంచి సమృద్ధిగా నీరు వెళ్తుంది. ఈ కుడి కాలువపైన తాతిరెడ్డిపల్లి బియాండ్ ఎత్తిపోతల పథకంతో పాటు సుమారు 15కు పైగా పులివెందుల నియోజకవర్గంలోని లింగాల, వేముల, వేంపల్లి వరకు ఉన్నాయి. గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించని గ్రామాలకు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి లింగాల కుడికాలువ ద్వారా ఎత్తిపోతల పథకాలను గతంలో ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్న చెరువులకు సమృద్ధిగా నీరు ఉంచినట్లైతే భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అప్పట్లో చేపట్టారు .

**అడుగంటుతున్న భూగర్భ జలాలు:**

గత పది రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడం జరుగుతోంది. దీంతో ఎత్తిపోతల పథకాల కింద ఉన్న చెరువులలో నీరు లేకపోవడంతో ఒట్టి కుండల దర్శనమిస్తున్నాయి. ఈప్రాంతాల పరిధిలోని గ్రామాల ప్రజలు, రైతులు త్రాగు, సాగునీటి కోసం ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**బాధ్యత లేని అధికారులు:**

గత నెల రోజులకు పైగా కుడి కాలంలో సమృద్ధిగా నీరు ప్రవహిస్తున్నప్పటికీ లింగాల కుడికాల ఉన్నతాధికారులు,అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకుండా ప్రస్తుతం కుంటి సాకులు చెబుతున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల బాధ్యత రాహిత్యం వల్ల ఈ ఏడాది వేసవి కాలంలో త్రాగునీటితో పాటు సాగునీటి కోసం ఈ ప్రాంత ప్రజలు పానిపట్టు యుద్ధం చేయాల్సి వస్తుందేమోనని పలువురు ఆక్రందన వెలుబుచ్చుతున్నారు. నెల రోజుల నుంచి నీరు కుడి కాలంలో ప్రవహిస్తున్నప్పటికీ పట్టించుకోని అధికారులు ఇప్పుడు కాలిపోయిన మోటార్లను తయారు చేయించేందుకు నానా హంగామా సృష్టిస్తున్నారు తప్ప చేసింది ఏమీ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ నెలలోనే సక్రమంగా పనిచేసి ఎత్తిపోతల పథకాల మోటర్ల ద్వారా ఆయా ప్రాంతాలలో నీరు సమృద్ధిగా ఉంచి ఉన్నట్లయితే ప్రస్తుతము ఈ గడ్డు పరిస్థితి వచ్చేది కాదని రైతులు అంటున్నారు. ప్రజలు పన్నులరూపంలో కట్టిన డబ్బులను ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకొని ఆఫీసుల్లో కూర్చుని కాలయాపన చేసే అధికారులు ఉంటే మా బతుకులు ఇలానే ఉంటాయని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**పట్టించుకోని పాలకులు:**

ప్రస్తుతం వేసవికాలంలో సాగు, త్రాగు నీటిపై నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నతాధికారులు, సిబ్బంది తో ముందస్తు జాగ్రత్తగా సమావేశాలను పాలకులు ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వాల్సింది పోయి ఇంతవరకు ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేయలేదు. ఇటీవల కాలంలో అధికారులు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ ప్రజల కనీస అవసరమైన త్రాగునీటిని కూడా అందించకుడా ఉన్నారంటే ప్రస్తుత పాలకుల బాధ్యతారహిత్యమేనని పలువురు గృహిణులు అంటున్నారు. వీలైనంత త్వరగా ఇప్పటికైనా పులివెందుల నియోజకవర్గంలోని లింగాల కుడి కాలువ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి బాధ్యత లేని అధికారులపై కఠిన చర్యలను తీసుకునే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని సిబిఆర్ కుడి కాలువ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు కోరుకుంటున్నారు.

**ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి**

# పాలిటెక్నిక్ కోర్స్‌లతో ఎన్నో ఉపాధి అవకాశాలు

**రోడ్ భవనాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి**

**పులివెందుల - సూర్య వాస్తవం:** పాలిటెక్నిక్ కోర్స్ లతో ఎన్నో రకాల ఉపాధి అవకాశాలు ఉన్నాయని పులివెందుల రోడ్ భవనాల శాఖ అధికారులు శ్రీధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి లు అన్నారు . స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాత రమణప్ప సత్రం పాఠశాలలో ఈ ఏడాది పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షలకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ తరగతులను







రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిధులు రోడ్ భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ రావు, లింగాల మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య,స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సుబ్బారెడ్డి, నరేంద్ర గుప్తా, అమర్ నాథ్ రెడ్డి, సుబ్బిరెడ్డి, విజయానందన్ రెడ్డి,శ్యామ్ కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి,జాకీర్, వీర భాస్కర్,సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలు నిర్విరామంగా, దిగ్విజయంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే కొన్ని వేల మంది విద్యార్థుల కు ఉన్నత చదువులకు ఊతమందిస్తున్న ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కోచింగ్ ద్వారా పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని, ఉచిత కోచింగ్ ద్వారా ర్యాంక్ సాధించి కళాశాల లో ఉచిత సీట్ పొందడం, తద్వారా 3 సంవత్సరాలు విద్యార్థుల తల్లిదండ్రుల కు ఆర్థికంగా లబ్ది చేకూర్చడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, మంచి ర్యాంకు లతో గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, రామ్ లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వేంపల్లె బైపాస్ లో**

# బైక్ దహనం

**వేంపల్లె సూర్య వాస్తవం:** వేంపల్లె మండలంలోని వేంపల్లె బైపాస్ లో గల చింతల మడుగుపల్లె దగ్గర సోమవారం ఒక బైక్ దహనమైంది. ఏ పి 39 - సి హెచ్- 1934 గల పల్సర్ బైకు సంబంధించిన యజమాని మేదర వీధికి చెందిన కమల్ భాష మజాగా పోలీసులు గుర్తించారు. అతనిని ఆరాధిగా గండి బైపాస్ రోడ్డులోనీ ఎంఎం ఫంక్షన్ హాల్లో జరుగు వివాహానికి హాజరై అతను సుమారు రాత్రి రెండు గంటల సమయంలో మోటార్ సైకిల్ యజమాని దగ్గర కమల్ భాష తన స్నేహితుడైన మహమ్మద్ అవసరం ఉందని బైకును అడిగి తీసుకుపోవడం జరిగింది. పాత మార్కెట్ వీరికి చెందిన మహమ్మద్ మోటార్ సైకిల్ ను స్పీడ్ గా తోలడం వల్ల మోటార్ బైక్ స్కిడ్ అయి పడిపోవడం జరిగింది అందువల్ల వల్ల పెట్రోల్ ట్యాంకులోని పెట్రోల్ లీక్ అయి స్పార్క్ వచ్చి మంటలు చెలరేగడం చూసి భయపడి వెళ్ళిపోయాడు. రాత్రి కావడం వల్ల సదురు మహమ్మద్ ఎవరికి చెప్పకపోవడం వల్ల మంటలు అర్పడానికి ఎవరు ముందుకు రానందువల్ల బైక్ పూర్తిగా ఖాళీ పోవడం జరిగింది అని పోలీస్ సిబ్బంది తెలిపారు.

## మండల వ్యాప్తంగా 100 సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి




**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా 100 సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎస్సై గోల్కొండ శోభ అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నేషనల్ హైవే రోడ్డుకు సమీపంలో ఉన్న గ్రామాలు అలాగే సమస్యాత్మకమైన గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. దాతలు, ప్రజా ప్రతినిధులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు.టిడిపి సీనియర్ నాయకుడు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి రూ 30 వేల రూపాయల విలువగల సోలార్ అనుసంధానంతో కలిసి ఉన్న సీసీ కెమెరాలు అందిస్తామన్నారు. అంతే కాకుండా లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్లు కూడలిలో కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని సుబ్బారెడ్డి ఎస్ఐకి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు బీసీ సంఘం నాయకుడు విజయభాస్కర్ గురుమూర్తి రవి ఆచారి బడుగు వాసుదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి త్రిష..

# సినిమాలకు గుడ్ బై!



దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగు వెలుగుతున్న త్రిష కృష్ణన్.. తన సుదీర్ఘ సినీ ప్రస్థానానికి ముగింపు పలకబోతున్నారనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిగ్గా మారింది. ప్రస్తుతం నటిస్తున్న ప్రాజెక్టులు తప్ప... కొత్తగా మరే ఇతర సినిమాలకు సంతకం చేయకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తున్న -విశ్వంభర- చిత్రం తరిష కెరీర్ చివరి సినిమా కానుందని గుసగుస వినిపిస్తోంది. ప్రముఖ నటుడు, సీనియర్ జర్నలిస్ట్ చిత్ర లక్ష్మణన్ తన -టూరింగ్ టాకీస్- ఛానెల్‌లో త్రిష రిటైర్మెంట్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. త్రిష ఇకపై సినిమాలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు పలువురు నిర్మాతలు తనకు సమాచారం అందించారని ఆయన వెల్లడించారు.

అక్కడి నుంచి కలిసి వెళ్లిపోవడం మీడియా కంట పడటంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి. అయితే దీనిపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు త్రిష నిరాకరించారు. త్రిష ఇటీవల ఇన్‌స్టాలో షేర్ చేసిన ఒక నిగూఢమైన పోస్ట్ కూడా ఈ చర్చలకు తోడైంది. --ప్రేమ లేకపోతే దేనికీ అర్థం ఉండదు-- అంటూ త్రిష పెట్టిన పోస్ట్.. తన జీవితంలో పెను మార్పులకు సంకేతమని నెటిజన్లు విశ్లేషిస్తున్నారు. నటన నుంచి త్రిష తప్పుకోవడానికి అసలు కారణం విజయ్‌తో వివాహమా లేక అతడు

ఇప్పటికే తమిళ సూపర్ స్టార్ విజయ్ తన రాజకీయ పార్టీ -టీవీకే- కోసం సినిమాలకు స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించగా.. త్రిష కూడా ఆయన బాటలోనే పయనిస్తూ రాజకీయ రంగానికి లేదా వ్యక్తిగత జీవితానికో పరిమితం కానున్నారని సమాచారం. గత కొంతకాలంగా విజయ్ - త్రిష మధ్య ఉన్న సంబంధంపై సామాజిక మాధ్యమాల్లో రకరకాల వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ లివ్-ఇన్ రిలేషన్‌లో ఉన్నారని..

అందుకే విజయ్ భార్య సంగీత విడాకులకు దరఖాస్తు చేసుకున్నారని వస్తున్న వదంతులు ఈ రిటైర్మెంట్ వార్తలకు మరింత ఆజ్యం పోస్తున్నాయి. ఇటీవల ఒక వివాహ వేడుకకు ఈ జంట ఒకే రకమైన రంగు దుస్తులు ధరించి హాజరు కావడం..

స్థాపించిన రాజకీయ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించడమా? అనేది ఇంకా మిస్టరీగానే ఉంది. ఏది ఏమైనా త్రిష మౌనం అభిమానుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం త్రిష నటించిన -కరుప్పు- (తెలుగులో వీరభద్రుడు) విడుదలకు సిద్ధంగా ఉంది. సామాజిక అంశాల నేపథ్యంలో ఫాంటసీ కథాంశంతో రూపొందిన ఈ చిత్రంలో ఒక పవర్ ఫుల్ పాత్రలో మెరవనున్నారు. ఒకవేళ -విశ్వంభర-, -కరుప్పు- చిత్రాలే త్రిష చివరి సినిమాలు అయితే.. దక్షిణాది వెండితెర ఒక అద్భుతమైన నటిని కోల్పోయినట్లేనని సినీ ప్రియులు భావిస్తున్నారు. ఈ వార్తలపై త్రిష నుంచి అధికారిక స్పష్టత వస్తే తప్ప ఈ పుకార్లకు తెరపడేలా లేదు.

# అడవి శేషు సింగిల్ గానే ఉండిపోతాడా?



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌లో అడివి శేష్ ఒకరు. వరుస హిట్లతో కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్‌లో ఉన్న యంగ్ హీరో వ్యక్తిగత జీవితం పెళ్లి విషయంలో మాత్రం ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాడు. ప్రస్తుతం శేష్ వయస్సు 40 ఏళ్లకు దగ్గరపడుతున్నా? పెళ్లి ఊసే ఎత్తకపోవడంతో ఆయన అభిమానుల్లో శేష్ సింగిల్‌గానే ఉండిపోతాడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి వెనుక ఆయన గతంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవం కారణమన్నది తాజాగా వెలుగులోకి వచ్చింది. అడివి శేష్ గతంలో ఒక పంజాబీ అమ్మాయితో పీకల్లోతు ప్రేమలో మునిగి తేలినట్లు తానే స్వయంగా తెలిపాడు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల వారిద్దరూ విడిపో వాల్సి వచ్చింది. ఆ బ్రేకప్ శేష్‌ను మానసికంగా బాగా కుంగదీసింది. మరీ ముఖ్యంగా శేష్ పుట్టినరోజు నాడే ఆ పంజాబీ అమ్మాయి మరొకరిని పెళ్లి చేసుకుని సెటిల్ అయిపోవడం శేషును మరింత బాధకు గురిచేసిందట. ఆ సంఘటన శేష్ మనసుపై బలమైన ముద్ర వేసింది. ఆ తర్వాత కూడా శేష్ ఒకటి రెండు రిలేషన్ షిప్స్‌లో ఉన్నట్లు శేష్ తెలిపాడు. కానీ ఆ బంధం కూడా పెళ్లి పీటల వరకు తీసుకెళ్లలేదన్నాడు. అప్పటి నుండి శేష్ తన వ్యక్తిగత జీవితం కంటే వృత్తిపరమైన జీవితానికే (సినిమాలకే) ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. శేష్ పెళ్లి ఎప్పుడు చేసుకుంటాడా అని ఆయన ఇంట్లో వాళ్లు కూడా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. -పెళ్లి చేసుకోమని అడిగి అడిగి మా ఇంట్లో వాళ్లు కూడా అలసిపోయారు- అని శేష్ ఒక సందర్భంలో స్వయంగా వెల్లడించాడు. తల్లిదండ్రుల ఒత్తిడి ఉన్నప్పటికీ తను మాత్రం ప్రస్తుతం సినిమాలతోనే ప్రేమలో ఉన్నానని మరో ఆలోచన లేదని అంటున్నాడు. ఆయన చేసే సినిమాలన్నీ భారీ బడ్జెట్ , పరిశోధనతో కూడుకున్నవి కావడంతో పూర్తి సమయాన్ని వాటికే కేటాయిస్తున్నారు. ప్రస్తుతం అడివి శేష్ చేతిలో -గూఢచారి 2- ,-డెకాయిట్- వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. మూవీ డీటెయిల్స్ ఇవే! -డెకాయిట్- ఈనెలలోనే రిలీజ్ అవుతుంది. వాస్తవానికి ఈ చిత్రం ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వాయిదా పడుతూ వస్తోన్న చిత్రం ఈ వారంలోనే రిలీజ్ అవుతుంది. -గుఢచారి 2- మాత్రం ఆన్ సెట్స్ లో ఉంది. గత కొంత కాలంగా శేష్ పట్టిందల్లా బంగారమే అవుతుంది. వరుస విజయాలు నటుడిగా తారా స్థాయిలో కూర్చోబెట్టాయి. డిఫరెంట్ కాన్సెప్ట్ జానర్లో సినిమాలు చేయాలంటే? అది శేష్ కు మాత్రమే సాధ్యమని ప్రూవ్ చేస్తున్నాడు. ముఖ్యంగా దేశ భక్తి నేపథ్యంలో స్పై సినిమాలకు టాలీవుడ్ లో హీరోల్లో ఓ బ్రాండ్ గా మారిపోయాడు. అదే ఇమేజ్ శేష్ ను ఇంత వరకూ తీసుకొచ్చింది.



# చెన్నై సూపర్‌కింగ్స్ ఎందుకిలా..

**- ఈ సీజన్‌లో ఆడిన 3 మ్యాచుల్లోనూ ఓటమే..**
**- గత 22 మ్యాచుల్లో 14 పరాజయం**
**- కెప్టెన్‌పై పెరుగుతున్న ఒత్తిడి**



చెన్నై: చెన్నై సూపర్‌కింగ్(సిఎస్‌కే)కు అభిమాన గణం ఎక్కువే. సొంత మైదానం ఎం. చిదంబరం స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్ అంటే.. పసుపు జెర్సీలతో కళకళలాడుతుంది. అలాంటి చెన్నై సూపర్‌కింగ్స్ ఈ సీజన్‌లో ఆడి 3మ్యాచుల్లోనూ ఘోర పరాజయాలను చవిచూసింది. ఈ ఓటములు కెప్టెన్సీ లోపం కారణంగా వస్తున్నాయా..? ఫినిషింగ్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ, బ్రెవీస్ జట్టుకు అందుబాటులో లేకపోవడమో.. ఇలా జరుగుతున్నాయా.. అనేది సగటు ప్రతి చెన్నై అభిమానిని కలచివేస్తోంది. ధోనీ కెప్టెన్సీ త్యాగం చేసిన తర్వాత రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఆ జట్టు ఆడిన 22మ్యాచుల్లో ఏకంగా 14 మ్యాచుల్లో ఓటమిపాలైంది. ఒకప్పుడు చెన్నై సూపర్‌తో మ్యాచ్ అంటే ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టేది. అంతటి గొప్ప రికార్డు చెన్నై సూపర్‌కింగ్స్ సొంతం. ఆ జట్టు అత్యధికంగా ఐదుసార్లు ఐపిఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2010, 2011, 2018, 2021, 2023లలో ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై.. ఆ తర్వాత సీజన్ 2024లో ఆడిన 14మ్యాచుల్లో 7మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. ఇక 2025 సీజన్‌లో అయితే.. 14మ్యాచుల్లో 4మ్యాచుల్లో గెలిచి చిట్టచివరి స్థానంలో నిలిచింది.

ఇక 2026సీజన్‌లో ఆడిన 3మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడింది. గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 8వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగి కేవలం 127పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని రాజస్తాన్ జట్టు కేవలం 12.1ఓవర్లలోనే ఛేదించింది. ఇక సొంతమైదానం ఎం. చిదంబరం స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై 209 పరుగుల భారీస్కోర్‌ను కొట్టింది. ఆ లక్ష్యాన్ని పంజాబ్ జట్టు మరో 8బంతులు మిగిలి ఉండగానే ఛేదించి 5వికెట్ల తేడాతో విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకొన్న గైక్వాడ్ నిర్ణయాన్ని బౌలర్లు సద్వినియోగం చేసుకోలేకపోయారు.. దీంతో ఆర్సీబీ 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 250పరుగుల భారీస్కోర్ చేసింది. ముఖ్యంగా టిమ్ డేవిడ్(70నాటౌట్; 25బంతుల్లో 3ఫోర్లు, 8సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. అనంతరం చెన్నై 19.4ఓవర్లలో 207పరుగులకే కుప్పకూలింది. ఆర్సీబీ చేతిలో 43పరుగుల తేడాతో ఓడిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఈ సీజన్‌లో వరుసగా ఇది మూడో ఓటమి. దీంతో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ప్రధాన కారణంగా.. గైక్వాడ్ కెప్టెన్సీలో చెన్నై ఆడిన 22 మ్యాచుల్లో 14మ్యాచుల్లో ఓటమిపాలైంది.

## ధోని, బ్రెవీస్ దూరమే కారణమా..?

ఈ సీజన్ తొలి మ్యాచ్‌లకు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ, ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ బ్రెవీస్ దూరమయ్యారు. ధోనీ గాయం కారణంగా, ఫిట్‌నెస్ కారణాలతో బ్రెవీస్ కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యారు. దీంతో కీపింగ్ బాధ్యతలను టీమిండియా టి20 స్టార్, వరల్డ్‌కప్ విజేత సంజూ శాంసన్ వికెట్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. పవర్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్ కూడా ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చెన్నై తదుపరి ఆడే మ్యాచ్‌లకు వీరిద్దరూ అందుబాటులో ఉంటారని సమాచారం. బ్రెవీస్, ధోనీ ఫిట్‌నెస్ సాధించారని వీరిద్దరూ తదుపరి మ్యాచ్‌కు చెన్నై జట్టులో ఎంట్రీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మధ్య ఓవర్లలో విధ్వంసకర బ్యాటింగ్‌తో విరుచుకుపడగల సత్తా బ్రెవీస్ సొంతం. ఇక ఆర్సీబీతో మ్యాచ్‌లో ఓటమి తర్వాత సీఎస్‌కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. 'తదుపరి మ్యాచ్‌వరకు అంతా సర్దుకుంటుందనే అనుకుంటున్నాం. తర్వాతి మ్యాచ్‌కు మాకు ఐదు రోజుల సమయం ఉంది. ఈ ఓటమి బాధించింది. అయితే, మా ప్రణాళికలకు అనుగుణంగా తదుపరి మ్యాచ్‌లో ముందడుగు వేయగలమనే నమ్మకం ఉంది' అని పేర్కొన్నాడు. చెన్నై తదుపరి మ్యాచ్ సొంత మైదానం చెపాక్ వేదికగా ఏప్రిల్ 11న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.

# వివిఐటియులో ముగిసిన నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్

**- విజేతలకు బహుమతులు ప్రదానం**




**పెదకాకాని (గుంటూరు జిల్లా) -సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (వివిఐటియు)లో గతనెల 26 నుంచి నిర్వహిస్తున్న ఎన్‌టిపిసి చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్ జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 2200 మంది క్రీడాకారులు, 500 మంది కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు. అండర్-10, అండర్-13, అండర్-15 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. జార్ఖండ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఆర్చర్లు అత్యధిక మెడల్స్ సాధించి ప్రతిభ కనబరిచారు. విజేతలకు వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ బహుమతులు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆర్చరీ క్రీడ అతి పురాతనమైనదని, దీనివల్ల ఏకాగ్రత, శారీరక దృఢత్వం మెరుగవుతాయని తెలిపారు. లక్ష్యంపై దృష్టి సారించడం ద్వారా మెదడుపై నియంత్రణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, రిజిస్ట్రార్ డాక్టర్ మల్లికార్జునరెడ్డి, ఎపి ఆర్చరీ అసోసియేషన్ సెక్రటరీ బి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైకి గట్టి ఎదురుదెబ్బ: ధోనీ దూరం..



ఐపీఎల్ సమరం మొదలవ్వడానికి ముందే ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు గుండెకాయ, లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గాయం కారణంగా టోర్నీ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కేవలం ఆటగాడిగానే కాకుండా మైదానంలో ఒక వ్యూహకర్తగా, యువ ఆటగాళ్లకు మార్గదర్శిగా ధోనీ పోషించే పాత్ర అద్వితీయం. వికెట్ల వెనుక అతడు చేసే మ్యాజిక్, ఫీల్డింగ్ సెట్టింగ్‌లలో చూపే చాకచక్యం ఈసారి చెన్నై అభిమానులు మిస్ కానున్నారు.

# "నీటి భద్రత - 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ" ప్రారంభం

**- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ**
**- జల వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పిలుపు**
**- భూగర్భ జలమట్టాన్ని 1.5 మీటర్లు పెంచడమే లక్ష్యం**
**- చెరువులు, కాలువల్లో పూడికతీతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు**



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** జల వనరులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నీటి భద్రత -- 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ" కార్యక్రమాన్ని సోమవారం దొరవారి సత్రం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచడంతో పాటు సాగునీటి వనరులను పునరుద్ధరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ఐదేళ్లలో జలవనరుల నిర్వహణలో జరిగిన నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రాంతాల్లో సాగు నీటి వ్యవస్థలు దెబ్బతిన్నా యని, చెరువులు, కాలువలు పూడికతో నిండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం "నీటి భద్రత -- 100 రోజుల ప్రత్యేక కార్యా చరణ"ను ప్రారంభించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో భూగర్భ జలమట్టాన్ని సుమారు 1.5 మీటర్ల మేర పెంచడం లక్ష్యంగా పెట్టుకు న్నామని తెలిపారు.చెరువులు, కాలువల్లో పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెరువుల మ్యాపింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే చెక్ డ్యాంల మరమ్మతులు చేపట్టి, శాస్త్రీయ పద్ధతిలో "వాటర్ ఆడిట్" నిర్వహిస్తూ "వాటర్ బడ్జెట్" అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జల వనరుల సంరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మార్చి, సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక అధికారులు, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయిలో మెరిసిన కనేకల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**- విశిష్ట ప్రతిభారత్న అవార్డ్స్ 2025 సాధన**




**కనేకల్ సూర్య వాస్తవం:** విద్యార్థుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో హిందీ సేవా సదన్ మహా విద్యాలయం, అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ టాలెంట్ పరీక్షల్లో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో గుర్తింపు పొందారు. "విశిష్ట ప్రతిభారత్న అవార్డ్స్-- 2025"కు ఎంపికైన విద్యార్థుల్లో పూజారి అర్చన సెకండ్ ఇయర్ ఎంపీసీ నజియా ఫస్ట్ ఇయర్ ఎంపీసీ ఉన్నారు.




ఈ సందర్భంగా నిర్వహించిన ఘన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు మొదటి అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. సత్యవాణి చేతుల మీదుగా పురస్కారాలను స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరమని, హిందీపై పట్టు సాధించడం ద్వారా భవిష్యత్తులో విస్తృత అవకాశాలు లభిస్తాయని సూచించారు.అవార్డులు అందుకున్న అర్చన, నజియా తమ కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించారని, వారి విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా సముచిత మార్గదర్శకత్వం ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు.ఈ విజయానికి హిందీ లెక్చరర్ బి.వెంకటేశులు మార్గదర్శకత్వం ముఖ్య కారణమని, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను మెరుగుపరిచేందుకు చేసిన కృషి అభినందనీయమని కళాశాల సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు అందజేశారు. ఈ విజయంతో కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా స్థాయిలో మరింత ఖ్యాతిని సంపాదించిందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

# 'నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత' జలధార' అవగాహన సదస్సు

**హెచ్.ఎల్.సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి**
**- జడ్పీటీసీ మారెడ్డి లతా**





**పులివెందుల - రురల్ సూర్య వాస్తవం:** యర్రబల్లె చెరువు వద్ద 'నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో హెచ్.ఎల్.సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మరియు జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డిపాల్గొన్నారు.? పులివెందుల మండలంలోని యర్రబల్లె చెరువు వద్ద "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో భాగంగా 'జలధార' అవగాహన సదస్సు నిర్వహించబడింది. సోమవారం తాడిపత్రి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని, జల సంరక్షణ మరియు సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతపై ఇచ్చిన పిలుపు మేరకు పులివెందులలో కూడా ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా చేపట్టారు. తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మరియు పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి వనరులను కాపాడుకోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పానికి పులివెందుల నియోజకవర్గ ఇన్-ఛార్జ్ బిటెక్ రవి పూర్తి మద్దతుగా నిలుస్తూ, ఇక్కడి చెరువుల పునరుద్ధరణకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. తాడిపత్రి వేదికగా ముఖ్యమంత్రి వివరించిన విధంగానే, ప్రతి సాగునీటి సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించి నీటి వృథాను అరికట్టాలని పిలుపునిచ్చారు. బిటెక్ రవి సారథ్యంలో నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, జలధార పథకం ద్వారా భూగర్భ జలమట్టం పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పులివెందుల మండల టీడీపీ ఇంచార్జ్ మార్థాల జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరు వెంకట్రామిరెడ్డి, పుష్పనాథ్ రెడ్డి, యర్రబల్లె సింగిల్ విండో ఈశ్వర్ రెడ్డి,లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, లింగాల మండల సింగిల్ విండో సోసెటి అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,యోగానంద రెడ్డి, జయరామి రెడ్డి, బాబు రెడ్డి, మస్తాన్, స్థానిక రైతులు పాల్గొన్నారు

# వెహికల్ యజమానిని తొందరగా కనిపెట్టిన పోలీసులు

**సీఐ. టి.నరసింహులు ఆధ్వర్యంలో**

**వేంపల్లె - సూర్య వాస్తవం:** స్థానిక పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల చింతల మడుగు పల్లె సమీపంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి గండికి పోవు బైపాస్ రోడ్డు దగ్గర ఏప్రిల్ 6 తేదీ తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో మోటార్ సైకిల్ ఏపీ 39 సిహెచ్ 1934 గల పల్సర్ బైక్ కాలిపోయిన సంఘటన తెలిసిన విషయమే. ఈ సంఘటన జరిగిన కూడా మోటార్ వెహికల్ ఓనరు రాకపోవడం వల్ల అందరూ అనుమానం వ్యక్తం చేశారు. కాకపోతే పోలీసుల చాకచక్యంతో సంఘటన జరిగిన 15 గంటల్లోనే బైక్ యజమానుని కనుగొని ఇది ఏ విధంగా సంఘటనకు గురైందో మీడియా సమక్షంలో పోలీసులు వివరించారు. అనంతరం సిఐ. టి.నరసింహులు మాట్లాడుతూ బైక్ యజమాని అయిన కమల్ భాష ఎం.ఎం.ఫంక్షన్ హాల్ లో పెళ్లికి హాజరవ్వడం జరిగింది. పెళ్లిలో తన స్నేహితుడు తన మోటార్ వెహికల్ ఇవ్వమని అడగగా తన వెహికల్ను ఇవ్వడం జరిగింది. తన స్నేహితుడైన మహమ్మద్ బండిని స్పీడ్ గా తోలడం వలన మోటారు సైకిలు స్కిడ్ అయ్యి పడిపోవడం వలన ట్యాంకులో పెట్రోల్ లీక్ అయిపోయినప్పుడు స్పార్క్ వచ్చి మంటలు చెలరేగడం వలన భయపడి వెళ్ళిపోయినారు. రాత్రి కావడం వలన సదరు విషయము మొహమ్మద్ ఎవరికి చెప్పకపోవడం వలన మంట లార్పడానికి ఎవరు ముందుకు రాలేదు. అంతేతప్ప మోటార్ సైకిల్ కాలిపోయిన విషయంలో ఎలాంటి అసాంఘిక శక్తుల ప్రమేయం లేదని మరియు ఎటువంటి అనుమానం లేదని మాట్లాడారు.

**బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా**

# తాల్వాయిపాడులో జెండా ఆవిష్కరణ

**'మన ఊరు - మన జెండా' కార్యక్రమంలో**

## నాయకులు, కార్యకర్తల సందడి



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు గ్రామంలోని పార్టీ కార్యాలయంలో "మన ఊరు -- మన జెండా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు కలిచేటి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, దేశ అభివృద్ధి కోసం బీజేపీ చేస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గోగుతట్టు మురళి బాలకృష్ణతో పాటు వెంకట్, పాపయ్య, నాగరాజు, వీరయ్య, నందీశ్వరయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్**



**శింగనమల - సూర్య వాస్తవం:** జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరిగే పాదయాత్రలో పాల్గొని 12వ తేదీ బండ్లపల్లి లో జరిగే భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని గోడ పత్రికలను సింగనమల సిపిఐ కార్యాలయం నందు చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ పేద కూలీలకు చిన్న, సన్న కారు రైతులకు బాసటగా ఉన్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేనటువంటి వి బి జి రామ్ జి పథకాన్ని ప్రవేశపెట్టి జాతీయగ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడిచింది కేంద్ర ప్రభుత్వం. మోడీ ప్రభుత్వం గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు భరించేది కొత్తగా తెచ్చిన చట్టంవలన రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం అదనంగా భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది కావున ఈ అంశాల పై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ప్రజా కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా చేస్తున్నటువంటి అరాచకాలు అడ్డుకోవాలని పైన మూడు రోజులు పాటు జరిగే ఈ పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి అనంతపురం మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి జగదీష్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాల్యం నారాయణ స్వామి, వేమయ్య యాదవ్, మరియు జాతీయ రాష్ట్రస్థాయి జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రేణులు పాదయాత్రలో పాల్గొంటున్నారు. కావున ఉపాధి శ్రామికులు కర్షకులు అందరుపాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిలుపునివ్వడమైనది అని చెన్నప్ప యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు చేనేత మధు,చికెన్ భాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి,సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, మరియు రామ సుబ్బారెడ్డి, రూప్ల నాయక్, జయరాం నాయక్, రవిరెడ్డి,దస్తగిరి, ఆదినారాయణ, హనుమప్ప, రామాంజి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )